ChimataMusic.com
Patha Patala Parnasala

# పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

చిత్రం: జడగంటలు (1984)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: పుహళేంది

గీత రచయిత:

---

పల్లవి:

ఆ.. ఆ ఆ ఆ.. ల ల ల ల లా లా లా.. లా లా లా

పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

పుష్కరమల్లే వచ్చి పొమ్మని గోదారడిగింది

పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

పుష్కరమల్లే వచ్చి పొమ్మని గోదారడిగింది

ChimataMusic.com
Patha Patala Parnasala

నువ్వు రావాలా.. పూలు పూయాలా.. రావేలా?

జడగంటలమ్మా.. రతనాలమ్మా.. జానకమ్మా!

పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

పుష్కరమల్లే వచ్చి పొమ్మని గోదారడిగింది

చరణం 1:

లా లా లా ఆఆఆ.. ల ల ల లా ల ల లా

పాపికొండలా.. పండువెన్నెలా.. పకపక నవ్వాలా

వెండిగిన్నెలో పాలబువ్వలా రెల్లే నవ్వాలా

పాపికొండలా పండువెన్నెలా పకపక నవ్వాలా

వెండిగిన్నెలో పాలబువ్వలా రెల్లే నవ్వాలా

నీ మువ్వలు కవ్విస్తుంటే.. ఆ సవ్వడి పై అంటుంటే

నీ మువ్వలు కవ్విస్తుంటే.. ఆ సవ్వడి పై అంటుంటే

సెలయేరమ్మా.. గోదారమ్మా చేతులు కలపాలా

చేతులు విడిచిన చెలిమిని తలచి కుంగిపోవాలా..

నే కుంగిపోవాలా!

పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

పుష్కరమల్లే వచ్చి పొమ్మని గోదారడిగింది

<u>చరణం 2:</u>

ల ల ల లా ల లా ల లా.. ల ల ల లా ల లా ల లా

పల్లెపట్టునా పాలపిట్టలే శకునం పలకాలా..

గోవుపొదుగునా పాలవెల్లువే పొంగులు వారాలా

పల్లెపట్టునా పాలపిట్టలే శకునం పలకాలా..

గోవుపొదుగునా పాలవెల్లువే పొంగులు వారాలా

ChimataMusic.com
Patha Patala Parnasala

జడగంటలు మనసిస్తుంటే.. గుడిగంటలు మంత్రిస్తుంటే

జడగంటలు మనసిస్తుంటే.. గుడిగంటలు మంత్రిస్తుంటే

నింగీ నేలా కొంగులు కలిపి ముడివడిపోవాలా

ముడివిడిపోయిన ముద్దుని తలచి కుంగిపోవాలా..

నే కుంగిపోవాలా!

పున్నమి లాగా వచ్చి పొమ్మని జాబిల్లడిగింది

పుష్కరమల్లే వచ్చి పొమ్మని గోదారడిగింది

నువ్వు రావాలా.. పూలు పూయాలా.. రావేలా!

జడగంటలమ్మా.. రతనాలమ్మా.. జానకమ్మా